## నాస్తికత్వం ఏమి చెప్తోంది !

యావత్తు విశ్వం ఎవ్వరిచేత సృష్టించబడలేదు. పదార్థానికి, అపదార్థానికి (పదార్థం లేని ఖాళీ ప్రదేశం) మధ్య ఆదిలో జరిగిన ఘర్షణతో విశ్వమంతయు పదార్థమయం అయింది. వివిధ పదార్థాలలో ఇమిడి వున్న నిర్దిష్ట వైరుధ్య సూత్రాల వల్ల ఆ పదార్థం కోట్లాది సంవత్సరాలుగా మారుతూ నేటి స్థితికి వచ్చింది. అనంత విశ్వంలో ఈనాడు పదార్థం లేని ఖాళీ ప్రదేశం అంటూ లేదు. యావత్తు పదార్థమయమే అనేది పరిశోధనల సారాంశం. విశ్వంలో అంతర్భాగమయిన భూమి, ప్రకృతి, జీవజాలం, మానవులు వేల కోట్లాది సంవత్సరాలుగా జరుగుతూ వచ్చిన మార్పుల యొక్క ఫలితం. ఈ మార్పులలో కొన్ని పరిమాణం రీత్యాను, మరికొన్ని గుణాత్మకంగానూ మారినాయి. ఇలా ఏర్పడిందే నేడు మనం జూస్తున్నదంతా. అంతేకానీ ఎవ్వరూ దీన్ని సృష్టించలేదు. తయారుచేయలేదు. "నేనే సృష్టించానని ఏ దేవుడు, దెయ్యం చెప్పలేదు. దేవున్నీ, దెయ్యాన్నీ సృష్టించింది మనిషే". దైవభావాన్ని, భయాన్ని, పిరికితనాన్ని, బానిసత్వాన్ని, లొంగుబాటుతనాన్నీ, పట్టించుకోని తత్త్వాన్ని, స్వార్థాన్ని మనలో ప్రవేశపెట్టింది మతం. మతం పాలకవర్గాలచే సృష్టించబడింది. దోపిడీ కొనసాగడానికి, పీడన, తాడనలను సాత్వికంగా ప్రజలపై రుద్దడానికి ఆచారాలు, సంప్రదాయాలు, కుల మత దైవాలు ఉపయోగపడుతున్నాయి. మనలో ఐక్యత లేకుండా చేస్తున్నాయి. సరియైన శాస్త్రీయ దృక్పథం, సామాజిక అవగాహన లేకుండా చేస్తున్నాయి. మన ఆలోచన, ఆచరణలలో ప్రాచీనకాలం నాటి మత గ్రంథాల, పురాణాల జ్ఞానాన్ని బలీయంగా ప్రవేశపెట్టబడటం సామాన్య విషయం. కాబట్టే ఓ మనిషీ నీవు నిత్య పీడనకు– ఆర్థిక, రాజకీయ, సామాజిక దోపిడీకి గురిఅవుతున్నావు. నీలో బానిస లక్షణాలను, అలసత్వాన్ని, పరిస్థితులకు లొంగిపోయే తత్వాన్ని తొలగించుకోవటానికి నాస్తికత్వం రాచబాట.

## నాస్తికత్వం ఏమి సాధించుతుంది !

ఆర్థిక దోపిడీ లేని వుత్పత్తి సంబంధాలను ఏర్పరచుతుంది. దోపిడీ ఏ రూపంలో వున్నా కూకటి వేళ్ళతో పెకలించివేసి అందరి మధ్య సమాన అవకాశాలు గల్గిన సమాజాన్ని ఏర్పరచుతుంది. రాజకీయాలు లేని సమాజాన్ని నిర్మించుతుంది. ప్రజలందరి మధ్య సోదరభావాన్ని సృష్టిస్తుంది. ఒకరికింత పెట్టి ఇతరుల కష్టాల్లో పాలుపంచుకొనెడి వాస్తవిక సాంస్కృతిక చైతన్యాన్ని సుస్థిరం చేస్తుంది. పురాణ విజ్ఞానానికి బదులు శాస్త్రీయ విజ్ఞానాన్ని సమాజపరం చేస్తుంది. దైవ, మత, కుల భావాలు, అది సృష్టించిన తేడాలు, అగాథాలను రూపుమాపుతుంది. మహోన్నతమైన మానవత్వ విలువలను ఏర్పర్చి బలపడేందుకు కారణమౌతుంది. అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని అన్ని కోణాలలో, స్థాయిలలో ఏర్పర్చగలిగేది నాస్తికత్వం. మనిషిలో మానవత్వ విలువలను పెంచుట ద్వారా మనిషిగా మలచగల్గేది నాస్తికత్వమొక్కటే. నీకు జన్మ ఇచ్చిన తల్లి (స్త్రీ)ని, సోదరిని, బిడ్డను అతి నీచంగా చూడమని జెప్పే మతశాస్త్ర స్థానంలో స్త్రీ జాతికి సంపూర్ణ స్వేచ్ఛా హక్కులను, సమానత్వాన్ని శాస్త్రీయంగా, విజ్ఞానపరంగా సమాజంలో ఏర్పర్చగల్గిన శక్తిగలది నాస్తికత్వమొక్కటే.

## నాస్తిక సమాజం సవాల్ !

**దేవుడు, మహిమలు నిరూపించండి ! పది లక్షల రూపాయలు బహుమతి పొందండి !!**

**బహిరంగ వేదికపై ఉమ్మడి చర్చకు సంప్రదించండి :**

ఇట్లు

**నాస్తిక సమాజం, తెలంగాణ - ఆంధ్రప్రదేశ్**

జాతీయ కార్యాలయం : చార్వాకాశ్రమం, నిడమర్రు పోస్ట్,
మంగళగిరి మండలం, గుంటూరుజిల్లా. సెల్ : 9290619550.

E-Mail : voiceofcharwaka@gmail.com. website : https//charvaka.co.in//

మత మూఢవిశ్వాసాలు, మతోన్మాదము మన ప్రగతికి పెద్ద అవరోధాలు. వీటిని మనం వదిలించుకోవాలి. – భగత్ సింగ్

సాంఘిక, ఆర్థిక పోరాటాలు బొమ్మా బొరుసు వంటివి ! – చార్వాక రామకృష్ణ

# నాస్తిక అధ్యయన తరగతులు

**ది. 10-10-2026 శనివారం ఉ॥ 10 గం.ల నుండి సా॥ 4 గం.ల వరకు**

**వేదిక : జీవన సంధ్య వృద్ధాశ్రమం, కొత్త బస్టాండ్ వెనుక, సి.పి.ఐ.ఎం.ఎల్. మాస్ లైన్ కార్యాలయం ఎదురుగా, ఎన్.ఎస్.పి. క్యాంప్, ఖమ్మం, తెలంగాణ**

ఆహ్వానం : **యు. హెచ్. ప్రీతమ్,** ఉపాధ్యాయులు

అధ్యక్షులు : **అలవాల నాగేందర్,** ఉపాధ్యాయులు

ఉపన్యాసకులు : **డా॥ సి. హెచ్. రమేష్‌బాబు,** విశ్రాంత ఆచార్యులు
*అంశం : హేతువాదం – ఆవశ్యకత*

ఉపన్యాసకులు : **డా॥ బి.వి. రాఘవులు,** అధ్యక్షులు : మార్క్స్–అంబేద్కర్ అధ్యయన వేదిక
*అంశం : భారతదేశం – కుల నిర్మూలన*

**భోజన విరామం**

ఆహ్వానం : **డి. బాలకృష్ణ,** ఉపాధ్యాయులు

అధ్యక్షులు : **ఆవుల అశోక్,** సిపిఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

ఉపన్యాసకులు : **సతీష్ బైరెడ్డి,** ఆంగ్ల ఉపన్యాసకులు
*అంశం : భగత్‌సింగ్ – వర్తమానంలో ఆయన స్ఫూర్తి*

చర్చ : పదార్థం పరిణామమా ? దైవసృష్టి వాదమా ? ఏది నిజం ?
ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చర్చలో పాల్గొనవచ్చును.

వివిధ ప్రగతిశీల, ప్రజా సంఘాల, సంస్థల బాధ్యుల సందేశాలు

ముగింపు : **కె. కోటేశ్వరరావు,** నాస్తిక సమాజం




**పుస్తకావిష్కరణ :**

**పదార్థం పరిణామమా ? దైవ సృష్టివాదమా ? ఏది నిజం ?**

**రచన : కన్నెబోయిన అంజయ్య**

సంప్రదింపులకు : యు. హెచ్. ప్రీతమ్ 7386477387,
అలవాల నాగేందర్ 9440687357, బి. గిరి 9949809119
కన్నెబోయిన అంజయ్య 9490370563, అశోక్ 9490700078.